అయ్యప్ప స్వాములకు భిక్ష



అయ్యప్ప స్వాములకు భిక్ష వడ్డిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వాములకు కేపీహెచ్‌బీలోని ఆలయాల్లో శనివారం భిక్ష ప్రారంభించారు. మూడోఫేజ్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, చైర్మన్ కుమారస్వామితో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. రెండో రోడ్డులోని షిర్డీసాయిబాబా ఆలయంలో నాగేశ్వరరావు, రాజాతో కలిసి జనసేన కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ప్రారంభించారు. రెండో రోడ్డులోని కనదుర్గ, సరస్వతి అమ్మవారి ఆలయంలో చైర్మన్ పి.కొండారెడ్డి ప్రారంభించారు. జనవరి 5వ తేదీ వరకు నిత్యం ఆలయాల్లో భిక్ష ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అయ్యప్ప మాలధారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



రంగారెడ్డి రెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ (సీఈ)గా కొత్తగా నియామకమైన ఎల్.పాండ్యాను కేపీహెచ్‌బీ ఇండీస్ వన్ సిటీ గ్రేటర్ కమ్యూనిటీ వినియోగదారులు కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు పట్టాబి, రాజేందర్, వంశీ, రంగారెడ్డి జోన్ జనరల్ మేనేజర్ (జీఎం) పి.అంజయ్య, డీఈ టెక్నికల్ డి.కోటేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

- హైదరాబాద్ సిటీ, నవంబర్ 2(ఆంధ్రజ్యోతి)

సత్కారం



ఏపీలోని టీటీడీ పాలకమండలి నూతన చైర్మన్‌గా నియమితులైన బీఆర్ నాయుడును కేపీహెచ్‌బీకి చెందిన టీటీడీపీ రాష్ట్ర నాయకుడు వేజెండ్ల కిషోర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 2(ఆంధ్రజ్యోతి)



టీటీడీ బోర్డు మెంబర్‌గా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డిని శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో కూకట్‌పల్లి బాలాజీనగర్‌కు చెందిన నిమ్మగడ్డ అరూప్, హరి సురేష్ గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి)

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





శిల్పారామంలో కళాకారుల నృత్య ప్రదర్శనలు

మాదాపూర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా సాగాయి. గోపిక మోహన్, అర్ష, స్వాదన, అన్వితే, అపర్ణలు భరతనాట్య ప్రదర్శనలో భాగంగా కీర్తనం, వర్ణం, మాతే తదితర అంశాలపై చక్కటి ప్రదర్శనతో సందర్శకుల మదిని దోచుకున్నాయి. అనంతరం అరుణోదయ కళా సమితి లత మంజూష తన శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన అందరిని అలరించింది.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు రాజ్‌భవన్ స్కూల్ విద్యార్థులు



హైదరాబాద్ జిల్లా ఖోఖో జట్టుకు ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు గోపాల్

బేగంపేట, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లా ఖోఖో జట్టుకు రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు గోపాల్ తెలిపారు. అండర్ 14 బాలికలలో 8వ తరగతికి చెందిన అనుప్రియ.. బాలురలలో మినిష్‌రాజ్, జస్వంత్.. అండర్ 17 బాలురలో 9వ తరగతికి చెందిన రామ్‌చరణ్ ఎంపికయ్యారన్నారు. వీరంతా జోనల్, మండల్ స్థాయిల్లో విజయం సాధించి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయిలో ఖోఖో పోటీలలో హైదరాబాద్ జిల్లా తరఫున వారు ఆడనున్నట్లు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో బంగారు ఆభరణాల చోరీ

జవహర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): బంధువుల ఇంటికి వెళ్లి వచ్చేసరికి ఓ ఇంట్లో బంగారు ఆభరణాలు చోరీ జరిగిన ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మోలుగూరి కృష్ణశివకుమార్ తన కుటుంబసభ్యులతో కలిసి సంతోష్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈనెల 1న సాయంత్రం 5గంటలకు కుటుంబసభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి బోడుప్పల్‌లో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి అర్ధరాత్రి 2గంటల సమయంలో ఇంటికి చేరుకున్నారు. ఇంటికి వచ్చేసరికి ఇంటికి వేసి ఉన్న తాళం పగలగొట్టి పడక గదిలోని బీరువాలో మూడున్నర తులాల బంగారు ఆభరణాలతో పాటు కొంత వెండిని గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీంతో ఇంటి యజమాని కృష్ణ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డంపింగ్ యార్డ్‌గా ఎంఎంటీఎస్ స్టేషన్

- చెత్త వేస్తున్న స్థానికులు



బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ ఎదుట వేసిన చెత్త

అల్లాపూర్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ ఎదుట, కాలనీల నడుమ చెత్త డంపింగు బల్దియా సిబ్బందికి పెద్ద సవాలుగా మారింది. రోజూ వందలాది ప్రయాణికులు రైల్వే స్టేషన్‌కు నడుచుకుంటూ వెళ్తుంటారు. ఇంత జనసందోహం ఉన్న ప్రాంతంలో చెత్త డంప్ చేస్తుండడం విచారకరమని స్థానికులు వాపోతున్నారు. అటు జీహెచ్ఎంసీ, గుత్తేదారు రాంకీ సిబ్బంది ఎప్పటికప్పుడు, ఏరోజుకు ఆరోజు చెత్తను తరలిస్తున్నా మరుసటి రోజు ఉదయానికే చెత్త గుట్టలుగా వేస్తున్నారు. ఈ 'చెత్త' సమస్య అధికారులకు కొరకరాని కొయ్యగా మారింది.

ఇంటి వద్దకొచ్చే ట్రాలీకే చెత్త ఇవ్వాలి

నిత్యం ఇంటి వద్దకే ట్రాలీ వస్తోంది. ఇంటిల్లిపాదీ చెత్తను గార్బేజీ కలెక్టరుకు ఇవ్వాలని సిబ్బంది చేస్తున్న అవగాహన కృషి బూడిదలో పోసిన పన్నీరే అవుతోంది. తాము ఉద్యోగులమని, డ్యూటీకి వెళ్లాక చెత్త ట్రాలీ వస్తుండడంతో అప్పటివరకు చెత్తను ఇంట్లో ఉంచితే దాన్ని ట్రాలీ వాడికి అందివ్వడానికి ఇంట్లో ఎవ్వరూ ఉండరని కొందరు సాకులు చెబితే, గార్బేజ్ కలెక్టరుకు రుసుం చెల్లించే ఇష్టం లేక కొందరు ఇలా స్టేషను ఎదుట డంప్ చేస్తున్నారని సిబ్బంది తెలిపారు.

ఎక్స్‌కవేటర్ కారణంగా తయారైన గొయ్యి

నిత్యం ఎక్స్‌కవేటరతో చెత్తను ఎత్తి తరలించే క్రమంలో బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ ఎదుట గొయ్యిలా తయారైంది. ఇది బావిగా మారేలా ఉందని స్థానికులంటున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి స్టేషన్ ఎదుటు చెత్త డంపింగ్ చేయకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.



గాయత్రీనగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగు

రోడ్డుపైనే మురుగు

అల్లాపూర్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): గాయత్రీ నగర్‌లోని పలు వీధుల్లో కొద్ది రోజులుగా మురుగు ఏరులై పారుతోంది. ఎగువ పర్వత్‌నగర్ నుంచి మొదలై గాయత్రీ నగర్‌లోని అనేక రోడ్లను దాటి ప్రధాన రహదారి వరకు ఈ మురుగు పారుతుండడంతో బాధితులు అధిక సంఖ్యలో ఉన్నారు. తమ వాకిట్లోకి మురుగు రాకూడదంటూ పరస్పరం వాగ్వాదాలకు దారితీస్తోందని, కలిసిమెలిసి ఉండాల్సిన ఇరుగుపొరుగు వారు పోట్లాడుకుంటున్నారని వాపోతున్నారు. అధికారులు చొరవ చూపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నారు.



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు. టమోట రూ.31, వంకాయ రూ.40, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.45, బజ్జిమిర్చి రూ.75, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.25, క్యాబేజీ రూ.28, బీన్స్ రూ.90, క్యారెట్ రూ.60, గోబి పువ్వు రూ.23, దొండకాయ రూ.34, చిక్కుడు కాయ రూ.100, గోరు చిక్కుడు రూ.45, బీట్‌రూట్ రూ.40, క్యాప్సికం రూ.80, ఆలుగడ్డ రూ.38, కీర రూ.15, దోసకాయ రూ.35, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, కంద రూ.65, ఉల్లిపొరక రూ.55, ఉల్లిగడ్డ రూ.45, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.40, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.8-10, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ. 160, వెల్లుల్లి రూ.380, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.100, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.75, లోబా రూ.45, ఆ కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

హైదరాబాద్ సిటీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు మెట్రో, రంగారెడ్డి, మేడ్చల్ జోన్ల పరిధిలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఖైరతాబాద్, కూకట్‌పల్లిలోని మెట్రో, రంగారెడ్డి సీఈ కార్యాలయాలతో పాటు డివిజన్ కార్యాలయాల్లో వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఉన్న వినియోదారుల సమస్యల పరిష్కారానికి ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కేపీహెచ్‌బీ సబ్‌స్టేషన్ ఆవరణలోని విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రంలో సమావేశం నిర్వహిస్తామన్నారు.. వినియోగదారులకు ఎలాంటి సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చని మెట్రో, రంగారెడ్డి జోన్ల సీఈలు చక్రపాణి, పాండ్యానాయక్, హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ ఎస్ఈ వెంకన్న తెలిపారు. బోయినపల్లి డీఈ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు డీఈ గోపాల్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



సదర్ వేడుకల్లో మాజీ కార్పొరేటర్లు శ్రావణ్‌కుమార్, బాబురావు తదితరులు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సత్యం శ్రీరంగం, కూకట్‌పల్లి బీ-బ్లాక్ అధ్యక్షుడు వేణు

సదర్ సంబరం



దున్నపోతులతో సునీల్ యాదవ్



బాలానగర్‌లో సదర్ ఉత్సవాల్లో దున్నలతో నిర్వాహకులు

కేపీహెచ్‌బీకాలనీ/ బాలానగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దున్నపోతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్‌కుమార్, పగుడాల బాబురావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సత్యం శ్రీరంగం, కూకట్‌పల్లి నియోజకవర్గ బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, యూత్ కాంగ్రెస్ నాయకులు జిట్టా సునీల్ యాదవ్ తదితరులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు అతిథులను సత్కరించి మెమొంటోలు అందజేశారు. సదర్ ఉత్సవాల్లో పరిసర ప్రాంతాల వారు పెద్దసంఖ్యలో మూసాపేట్ చౌరస్తాకు తరలివచ్చారు. ప్రతేడాది దీపావళి పర్వదినం తర్వాత సదర్ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు.

యాదవుల ఐక్యతకు నిదర్శనం సదర్

సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యతను చాటి పశుసంపదను ప్రతిబింబిస్తాయని కూకట్‌పల్లి కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. బాలానగర్‌లో కొరమ్స్ సదర్ సయ్యాట, మూసాపేట యాదవ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో పాల్గొని యాదవులతో కలిసి సందడి చేశారు. కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణరాజ్‌పూత్, బాలానగర్ నాయకులు పులి శ్రీకాంత్‌పటేల్, ఐలయ్యయాదవ్, ఎల్లష్‌యాదవ్, అనిల్ యాదవ్, శేఖర్ గజానంద్, వెంకటేష్‌యాదవ్, కర్క పెంటయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో...

ఓల్డుబోయినపల్లి: ఓల్డుబోయినపల్లి యాదవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సదర్ వేడుకలను కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పూజలు చేసి ప్రారంభించారు. వేడుకల్లో సీనియర్ నాయకుడు కర్రెజంగయ్య యాదవ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



దున్నలకు మెడల్స్ వేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

మ్యారేజ్ బ్యూరో ముసుగులో వ్యభిచారం

- నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



టాస్క్‌ఫోర్స్ పోలీసుల అదుపులో నిందితులు

ఖైరతాబాద్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మ్యారేజ్ బ్యూరో ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ ముఠాను సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖైరతాబాద్ షాదన్ కళాశాల సమీపంలోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేసి ఓ మహిళను, నలుగురు విటులను అదుపులోకి తీసుకోవడంతో పాటు నలుగురు మహిళలను కాపాడారు. నిందితులను ఖైరతాబాద్ పోలీసులకు అప్పగించారు. రూ.2,800, కండోమ్స్, 9 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర తెలిపారు. ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్‌లో వ్యాపారం నిర్వహిస్తూ విటులను ఆకర్షిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రెట్టింపు ఆదాయం పేరుతో లూటీ

బంజారాహిల్స్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): వెబ్‌సైట్ ద్వారా సర్వర్ కొనుగోలు చేస్తే రెట్టింపు ఆదాయం వస్తుందని చెప్పిన సైబర్ నేరగాళ్లు కాంట్రాక్టర్‌ను మోసం చేశారు. బంజారాహిల్స్‌కు చెందిన పవన్‌కుమార్ వాట్సా‌ప్‌కు ఓ లింక్ వచ్చింది. దాని ద్వారా సర్వర్ కొనుగోలు చేస్తే మంచి ఆదాయం వస్తుందని గత జూన్‌లో రూ.18,500 చెల్లించాడు. మరో రెండు రోజుల తరువాత ఆ డబ్బు రూ.37,000 అయినట్టు వెబ్‌సైట్‌లో కనిపించడంతో మరో రూ.12,300 కట్టాడు. ఈ తర్వాత డబ్బు విత్‌డ్రా కాకపోవడంతో బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ పోలీసులపై దురుసు ప్రవర్తన

- కేసు నమోదు

బంజారాహిల్స్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరకకుండా తప్పించుకునేందుకు సీటు మారిన యువకుడిని అడ్డుకున్న హోంగార్డుపై దాడి చేసి సెల్‌ఫోన్ పగులగొట్టిన ఘటన బంజారాహిల్స్‌లో చోటుచేసుకుంది. మారేడ్‌పల్లికి చెందిన పర్మార్ సిద్దార్థ తన స్నేహితులైన శేషసాయిప్రసాద్ అలియాస్ కిట్టు, హరిత, దశమి, పావనిలతో కలిసి కారులో శుక్రవారం రాత్రి జూబ్లీహిల్స్ క్లబ్‌రోగ్ పబ్‌కు వచ్చాడు. పార్టీ ముగించుకొని అర్ధరాత్రి వెళ్తున్న సమయంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నట్టు గమనించారు. వెంటనే మద్యం తాగి ఉన్న సిద్దార్థ తన డ్రైవింగ్ సీటును హరితకు ఇచ్చాడు. ఈ విషయంలో శేషసాయిప్రసాద్ ట్రాఫిక్ పోలీసుల పట్ల దురుసుగా వ్యవహరించాడు. ఎస్‌ఐ గోవర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు శేషసాయిప్రసాద్, సిద్దార్ధ్ తదితరులపై కేసు నమోదు చేశారు.

మెడికల్ సీటు పేరుతో మోసం

- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

పంజాగుట్ట, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మెడికల్ సీటు ఇప్పిస్తానంటూ డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తిని పంజాగుట్ట పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ద్వారకాపురి కాలనీకి చెందిన విజయ మెడిసిన్ లో సీటు కోసం లక్డీకపూల్ వినాయక్‌నగర్‌లో ఉంటున్న ఏపీలోని రాజమండ్రికి చెందిన బత్తుల శ్యామ్ ప్రసాద్(33)ను సంప్రదించింది. సీటు కోసం ఆమె 2022 అక్టోబరులో రూ.1.18 లక్షలు ఇచ్చింది. అయితే సీటు ఇప్పించకుండా మోసం చేయడంతో 2023 జనవరిలో పంజాగుట్ట పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు శ్యామ్‌ప్రసాద్‌ను శనివారం అరెస్ట్ చేశారు.



బత్తుల శ్యామ్‌ప్రసాద్

రైలునుంచి జారిపడి వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): రైలు నుంచి జారిపడిన వ్యక్తి మృతిచెందిన ఘటన బొల్లారం రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ నారాయణ కేతావత్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని 35 ఏళ్ల వ్యక్తి మృతదేహం రైలు పట్టాల పక్కన పడి ఉంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతి

తార్నాక, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతిచెందిన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఓయూ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన మారుపాక రోహిత(25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని. తార్నాకలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో తన సోదరి హర్షితతో కలిసి ఉంటుంది. డ్యూటీ నిమిత్తం ఉదయం 10 గంటలకు తార్నాక నుంచి హబ్సిగూడ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా తార్నాకలోని స్టార్‌బజార్ వద్ద వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో ఆమె బస్సు ముందు చక్రం కింద పడటంతో తీవ్ర రక్తస్రావంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని ఓయూ పీఎస్‌కు తీసుకువెళ్లారు. బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెట్టుకొమ్మలు విరిగి పడి వ్యక్తి మృతి

జవహర్‌నగర్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): చెట్టు కొమ్మలు నరికే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ విరిగిపోవడంతో చెట్టుపై నుంచి పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కొప్పిశెట్టి పట్టాభిరామయ్య (36) బిట్స్ పిలానీ క్యాంపస్‌లో గార్డెన్ పని చేసూకుంటూ భార్య, పిల్లలతో కలిసి తూంకుంటలో నివాసం ఉంటున్నాడు. ఈనెల 1న రోజులాగే బిట్స్‌పిలానీలో పనికోసం వెళ్లాడు. సాయంత్రం తిరిగి ఇంటికి రాకపోవడంతో భర్తకు ఫోన్ చేస్తే అతడు సమాధానం ఇవ్వలేదు. దాంతో బిట్స్ పిలానీలోని డీ బ్లాక్ వద్ద వెతకడంతో అక్కడ చాలా చెట్ల కొమ్మలు విరిగిపడి ఉన్నాయి. చెట్ల కింద ఉన్న రామయ్య రక్తస్రావంతో కనిపించడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం పట్టాభిరామయ్య మృతిచెందాడు. చెట్ల కొమ్మలు మీద పడి చనిపోయి ఉండవచ్చని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిరుపయోగంగా బస్‌షెల్టర్లు

బాలానగర్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): బాలానగర్ పరిధిలో బస్ షెల్టర్లు మద్యం దారులకు, యాచకులకు, వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా మారాయి. కొన్ని చోట్ల స్టాపులున్నా.. బస్ షెల్టర్లు లేవు. మరికొన్ని చోట్ల బస్ షెల్టర్లు ఉన్నా బస్సులు ఆగవు. ఏదో ఒక పనిమీద జిల్లాల నుంచి నగరానికొచ్చిన వారికి బస్టాపుల విషయం తెలియక ఇబ్బంది పడుతున్నారు. బస్సులు ఆగని స్టాపుల వద్ద గంటల తరబడి వేచి చూస్తూ సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. మరికొందరు బస్టాపుల్లో నిల్చొని ఆగకుండా వెళ్తున్న బస్సుల వెంట పరుగులు తీస్తూ అదుపు తప్పి పడిపోయి గాయాలపాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా జీహెచ్ఎంసీ, ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



మండల కార్యాలయం పక్కనే ఉన్న బస్టాపు దుస్థితి



బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా రెవెన్యూ కార్యాలయం పక్కన ఉన్న బస్టాపులో మందుబాబులు



నర్సాపూర్ చౌరస్తా సీఐటీడీ పక్కన ఉన్న బస్టాపులో కూర్చునే వీలులేక బస్సు కోసం రోడ్లపై వేచి ఉన్న ప్రయాణికులు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి

● ఇన్‌స్పెక్టర్ గణేష్‌పటేల్

ఇంటర్వ్యూ



రాయదుర్గం, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు సంస్కరణలు చేపడుతున్నామని ఇన్‌స్పెక్టర్ గణేష్‌పటేల్ తెలిపారు. శనివారం ఆయనతో ఆంధ్రజ్యోతి నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు వెల్లడించారు.

రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు?

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆర్ఐ, ముగ్గురు ఎస్సైలు, 65 మంది ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు.

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలు ఏవి?

రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పూర్తిగా లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుంది.

ఎన్ని ట్రాఫిక్ పాయింట్స్, సిగ్నల్స్ ఉన్నాయి?

ఐదు ట్రాఫిక్ సిగ్నల్స్, 18 ట్రాఫిక్ సర్కిల్ పాయింట్స్ ఉన్నాయి.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఉదయం, సాయంత్రం ఐటీ ఉద్యోగులు కార్యాలయాలకు వచ్చే సమయం, తిరిగి వెళ్లే సమయాల్లో ఇరుకుగా ఉండే రోడ్లలో ముందు వున్న రోడ్డులో కొంత భాగాన్ని వన్‌సైడ్ మళ్లించాం. దాని ద్వారా ట్రాఫిక్ జాం సమస్య కొంతమేరకు తగ్గించగలిగాం. రాయదుర్గం మల్కం చెరువు వైపు నుంచి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వచ్చే వాహనాలు ముందు రోడ్డులో వెళ్లేందుకు దారి మళ్లించడం ద్వారా మెహిదీపట్నం, ఫిలింనగర్ నుంచి వచ్చే వాహనాలు గతంలో ఖాజాగూడ సర్కిల్ వద్దకు వచ్చే సరికి కిలోమీటర్ల మేర బారులు తీరేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, బయోడైవర్సిటీమీదుగా మెహిదీపట్నంకు వెళ్లే వాహనాలకు ఎదురుగా ఉన్న రోడ్డులో ఓ లైన్ కేటాయించడంతో ఖాజాగూడ, షేక్‌పేటమీదుగా సజావుగా వెళ్తున్నారు. ఇలాంటి సంస్కరణలు సీపీ అవినాశ్‌మహంతి, ట్రాఫిక్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తీసుకున్నాం. ఏదైన సమస్య తలెత్తితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సూచనల మేరకు చర్యలు తీసుకుంటున్నాం.

ట్రాఫిక్ సమస్యకు భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?

భవిష్యత్‌లో ఐటీసీ కోహినూర్ వద్ద ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు డివైడర్ మధ్యలో ఓ చోట యూటర్న్ ఇచ్చేందుకు అధికారులు పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ఖాజాగూడ, మణికొండ ప్రాంతాల నుంచి మల్కం చెరువు మెయిన్‌రోడ్డు వరకు వాహనాలు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాం. ప్రధాన రహదారుల్లో రద్దీ తగ్గించి ప్రత్యామ్నాయ రోడ్లలో వాహనదారులు వెళ్లేలా ప్రయత్నిస్తున్నాం. ట్రాఫిక్ తగ్గించేందుకు ప్రయాణికలు వేస్తున్నాం.

రెండు డివిజన్లుగా శేరిలింగంపల్లి జలమండలి

● మెరుగైన నీటి సరఫరా కోసం విభజన



హఫీజ్‌పేటలోని జలమండలి కార్యాలయం

చందానగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జలమండలిని రెండు డివిజన్లుగా విభజించారు. శేరిలింగంపల్లి ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా మెరుగైన నీటి సరఫరా కోసం చర్యలు తీసుకున్నారు. హఫీజ్‌పేట డివిజన్‌లో సుమారు 84 వేల నల్లా కనెక్షన్లు ఉండగా డివిజన్ విస్తీర్ణం మాదాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు సుమారుగా 15 కిలోమీటర్ల దూరం ఉంది. రోజురోజుకు పెరుగుతున్న గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, బస్తీల్లో నూతన పైపులైన్లు, సీవరేజీ పనుల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ బోర్డు రెండు డివిజన్లుగా విభజించారు. శేరిలింగంపల్లి డిజన్‌కు బదులుగా హఫీజ్‌పేట్ ఇక నుంచి దుర్గంచెరువు డివిజన్-17గా విభజించి మార్పులు చేశారు. పాలన పరమైన పరిష్కారంతో పాటు కాలనీలు, బస్తీలకు మరింత చేరువ ఉండేందుకు కొత్తగా డివిజన్లు ఏర్పాటు చేశామని ఉన్నతాధికారులు తెలిపారు. ఇప్పుడున్న శేరిలింగంపల్లి జలమండలి కార్యాలయం హఫీజ్‌పేట 15వ డివిజన్‌కు మాదాపూర్ దుర్గంచెరువు సమీపంలో జలమండలి కార్యాలయం నిర్మించనున్నారు. దానిని 17వ డివిజన్‌గా మార్పు చేశారు. ఇప్పటివరకు హఫీజ్‌పేటలో ఉన్న శేరిలింగంపల్లి డివిజన్ ప్రస్తుత కార్యాలయం రెండు డివిజన్ల కార్యకలాపాలకు వేదికైంది.

● హఫీజ్‌పేట డివిజన్‌లో 42,279 నాల్లా కనెక్షన్లు ఉండగా, అందులో కమర్షియల్ 1470 ఉన్నాయి. దుర్గంచెరువు డివిజన్‌లో 42,023 కనెక్షన్లలో 4,200 కమర్షియల్ కనెక్షన్లు ఉన్నాయి. దుర్గంచెరువు డివిజన్‌కు నూతన భవనం నిర్మించిన తర్వాత హఫీజ్‌పేట నుంచి కార్యాలయాన్ని దుర్గంచెరువుకు మారుస్తామని అధికారులు తెలిపారు.

నూతన డివిజన్లు...

దుర్గంచెరువు డివిజన్ జనరల్ మేనేజర్ బ్రిజేష్- 9989989676, మాదాపూర్ సబ్ డివిజన్ డీజీఎం శరత్‌కుమార్‌రెడ్డి 9989988370, మాదాపూర్ మేనేజర్ యాదయ్య-9154297400, కొండాపూర్ మేనేజర్ సందీప్‌కుమార్ 9550731232, జోయిన్స్‌కాలనీ మేనేజర్ విక్రంరెడ్డి 99899 89382, నల్లగండ్ల, గచ్చిబౌలి సబ్‌డివిజన్ డీజీఎం/మేనేజర్ నరేందర్‌రెడ్డి 7331185784, నల్లగండ్ల మేనేజర్ అభిషేక్ 9154867438, హఫీజ్‌పేట డివిజన్ జనరల్ మేనేజర్ నారాయణ - 9989988615, మియాపూర్ సబ్‌డివిజన్ డీజీఎం, హఫీజ్‌పేట మేనేజర్ వెంకటేశ్వర్లు 9989997518, మియాపూర్ మేనేజర్ సనీత 9154867431, చందానగర్ మేనేజర్ ఎస్‌వీఎస్ సుబ్రహ్మణ్య రాజు 9989989045, దీప్తిశ్రీనగర్ మేనేజర్ బిక్కులాల్ 7995010492, పటాన్‌చెరు డీజీఎం శివకృష్ణ 7337350848, ఆర్‌సీపురం ఇన్‌చార్జి మేనేజర్ అభిషేక్ 9454867438.

కార్తీకమాస పూజలకు ఏర్పాట్లు





లింగంపల్లిలోని శివాలయం, ప్రత్యేక అలంకరణలో స్వామివారు

గచ్చిబౌలి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం శనివారం నుంచి ప్రారంభమైంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పూజలు, అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. శేరిలింగంపల్లి ప్రాంతంలో ఉన్న శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కార్తీకమాస ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నవంబరు 2 నుంచి 15వ తేదీ వరకు పూజా కార్యక్రమాలు భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

ముఖ్యంగా మహిళలు శివాలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో స్వామిని కొలుస్తారు. ప్రత్యేక దీపారాధన, అభిషేకాలు, పూజలు చేస్తారు. ఈ మాసంలో భక్తులు శివయ్యకు ప్రత్యేక పూజలు చేస్తారు. తారానగర్, లింగంపల్లి హుడాట్రేడ్ సెంటర్, నల్లగండ్ల, గచ్చిబౌలి, మసీద్‌బండ, కొండాపూర్ ప్రాంతాల్లో ఉన్న శివాలయాలు శివనామస్మరణలతో మార్మోగాయి. సాయంత్రం ఆలయాల్లో దీపాలు వెలిగించారు. ఇళ్లలో కూడా తులసి కోటను ప్రత్యేకంగా అలంకరించుకొని ఉదయాన్నే తులసికోటకు ప్రత్యేక పూజలు చేస్తారు. మహిళలు ఈ మాసంలో దీపారాధనలు, ఉపవాస దీక్షలు, కార్తీక పురాణ పఠనం చేస్తూ శివయ్యను ఎంతగానో ఆరాధిస్తుంటారు. తారానగర్‌లోని సుమారు 200 ఏళ్ల నాటి స్వయంభుగా వెలిసిన అర్ధనారీశ్వరుని ఆలయంలో ఉదయం నుంచి పూజలు చేశారు.

● కార్తీకమాసం ప్రారంభం కావడంతో తారానగర్‌లోని తుల్జాభవాని ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



కళాకారుల నృత్య ప్రదర్శనలు

మాదాపూర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా సాగాయి. గోపిక మోహన్, అర్ర, స్వాదన, అస్వతే, అపర్ణలు భరతనాట్య ప్రదర్శనలో భాగంగా కీర్తనం, వర్ణం, మాతే తదితర అంశాలపై చక్కటి ప్రదర్శనతో సందర్శకుల మదిని దోచుకున్నాయి. అనంతరం అరుణోదయ కళా సమితి లత మంజూష తన శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన అందరిని అలరించింది.



శ్మశానవాటికలో పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

శ్మశానవాటికలో అభివృద్ధి పనుల పరిశీలన

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంశిగూడ శ్మశానవాటికలో జరుగుతున్న సుందరీకరణలో భాగంగా శనివారం కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశానవాటికలో ఇప్పటికే ప్రహరీ నిర్మాణం పూర్తయిందన్నారు. మొక్కలు పెంచి ఉద్యానవనంగా అభివృద్ధి చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంత్యక్రియలు నిర్వహించేందుకు శ్మశానవాటికకు వచ్చేవారికి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయలు కల్పిస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

హైదరాబాద్ సిటీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు మెట్రో, రంగారెడ్డి, మేడ్చల్ జోన్ల పరిధిలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఖైరతాబాద్, కూకట్‌పల్లిలోని మెట్రో, రంగారెడ్డి సీఈ కార్యాలయాలతో పాటు డివిజన్ కార్యాలయాల్లో వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఉన్న వినియోదారుల సమస్యల పరిష్కారానికి ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కేపీహెచ్‌బీ సబ్‌స్టేషన్ ఆవరణలోని విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చని అధికారులు తెలిపారు.



సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ మార్తాండ్‌నగర్‌కు చెందిన స్వరూప అత్యవసర వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంది. ఆమెకు మంజూరైన రూ.2.50 లక్షల మంజూరు పత్రాలను శనివారం ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ స్వరూప బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, కాశినాథ్‌యాదవ్, ఎండీ ఇబ్రహీం, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

● ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్ కాలనీకి చెందిన షౌఖవత్ అలీ మున్నా కుమార్తె ఖినా సుమయిరా వరంగల్‌లోని ప్రతిమ ఆస్పత్రిలో వైద్య విద్యను అభ్యసించడానికి ప్రవేశం తీసుకుంది. ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసింది.

ఈ సందర్భంగా గాంధీ ఆమెను సత్కరించారు. ఎంబీబీఎస్‌లో ఉచితంగా ప్రవేశంపొందడం అభినందనీయమన్నారు. బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.



పార్కును పరిశీలిస్తున్న ఉప కమిషనర్ కృష్ణయ్య, అధికారులతో కార్పొరేటర్ శ్రీనివాసరావు

పార్కులో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: కార్పొరేటర్

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సమతానగర్ పార్కును ఉప కమిషనర్ కృష్ణయ్య, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమతానగర్ పార్కును కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని, పార్కులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో అయ్యప్ప స్వాములకు భిక్ష



అయ్యప్ప స్వాములకు భిక్ష వడ్డిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వాములకు కేపీహెచ్‌బీలోని ఆలయాల్లో శనివారం భిక్ష ప్రారంభించారు. మూడోఫేజ్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, చైర్మన్ కుమారస్వామితో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. రెండో రోడ్డులోని షిర్డీసాయిబాబా ఆలయంలో నాగేశ్వరరావు, రాజాతో కలిసి జనసేన కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ప్రారంభించారు. రెండో రోడ్డులోని కనదుర్గ, సరస్వతి అమ్మవారి ఆలయంలో చైర్మన్ పి.కొండారెడ్డి ప్రారంభించారు. జనవరి 5వ తేదీ వరకు నిత్యం ఆలయాల్లో భిక్ష ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అయ్యప్ప మాలధారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఘనంగా సదర్ సంబరాలు



మాదాపూర్ డివిజన్‌లో సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

చందానగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినం పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, మాదాపూర్ మెగాహిల్స్, ఇజ్జత్‌నగర్, అరుణోదయ కాలనీలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకు పార్టీ సీనియర్ నాయకులతో కలిసి కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదవులు ఎమ్మెల్యే గాంధీని ఘనంగా సత్కరించారు.



కార్యక్రమంలో రఘునాథ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమదాస్, రాజుయాదవ్, జంగయ్యయాదవ్, శ్రవణ్‌యాదవ్, రాంచందర్, హరికృష్ణ, ఉమేష్, కాజా తదితరులు పాల్గొన్నారు.



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, యాదవులు

గచ్చిబౌలిలో...

రాయదుర్గం, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండగ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి గ్రామంలో రాగం జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సదర్ ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దున్నపోతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీకాంత్‌యాదవ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

హైడ్రా డిప్యూటీ కలెక్టర్ మాదాపూర్‌లో పర్యటన



హైడ్రా అధికారులకు వివరాలు చెబుతున్న సీపీఎం నాయకులు శోభన్, కృష్ణ

మాదాపూర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూముల పరిరక్షణకు సీపీఎం ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా డిప్యూటీ కలెక్టర్ విజయ్ కుమార్ మాదాపూర్‌లోని 41/14 సర్వే నంబర్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. సీపీఎం నాయకులు శోభన్, కృష్ణ ప్రభుత్వ భూముల పరిరక్షణ కోరుతూ వివరాలు ఆయనకు వివరించారు. తమశాఖ నుంచి చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం ఏ విధంగా జరుగుతుందో డిప్యూటీ కలెక్టర్‌కు వివరించారు. శేరిలింగంపల్లి ఖానామెట్ గ్రామంలో 41/14 సర్వేనంబర్‌లో మొత్తం 250 ఎకరాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం వివిధ సంస్థలకు కేటాయించడం జరిగిందని సీపీఎం నాయకులు శోభన్ తెలిపారు. 70 ఎకరాల భూమి ఇంకా ప్రభుత్వ ఆధీనంలో ఉన్నపట్టికి అనేక అనుమతులు తీసుకుని ప్రభుత్వ భూములనే లక్ష్యంగా చేసుకుంటూ ప్రైవేటు సర్వే నంబరు వేసి 41/14లో నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ విషయాన్ని రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేదని అధికారులకు వివరించారు.

నిరుపయోగంగా బస్‌షెల్టర్లు

బాలానగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పరిధిలో బస్ షెల్టర్లు మద్యం దారులకు, యాచకులకు, వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా మారాయి. కొన్ని చోట్ల స్టాపులున్నా.. బస్ షెల్టర్లు లేవు. మరికొన్ని చోట్ల బస్ షెల్టర్లు ఉన్నా బస్సులు ఆగవు. ఏదో ఒక పనిమీద జిల్లాల నుంచి నగరానికొచ్చిన వారికి బస్టాపుల విషయం తెలియక ఇబ్బంది పడుతున్నారు. బస్సులు ఆగని స్టాపుల వద్ద గంటల తరబడి వేచి చూస్తూ సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. మరికొందరు బస్టాపుల్లో నిల్చొని ఆగకుండా వెళ్తున్న బస్సుల వెంట పరుగులు తీస్తూ అదుపు తప్పి పడిపోయి గాయాల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా జీహెచ్ఎంసీ, ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు మండి పడుతున్నారు.

ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా రెవెన్యూ కార్యాలయం పక్కన ఉన్న బస్టాపులో మందుబాబులు



నర్సాపూర్ చౌరస్తా సీబీటీడీ పక్కన ఉన్న బస్టాపులో కూర్చునే వీలులేక బస్సు కోసం రోడ్లపై వేచి ఉన్న ప్రయాణికులు

యువకుడిపై రౌడీషీటర్ గ్యాంగ్ దాడి

సైదాబాద్, నవంబర్ 2 (ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టాగ్రాంలో స్టోరీ పోస్టు చేసిన ఓ యువకుడిని రౌడీషీటర్‌తో పాటు అతడి స్నేహితులు దారికాచి అడ్డగించి రాయి, పేపర్ కట్టర్ దాడిచేసి గాయపర్చి, నగదు దోచుకున్న ఘటన మాదన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. యాఖత్‌పురా చోట చంద్రానగర్‌కు చెందిన ఎస్.వి.విశాల్(21) వృత్తిరీత్యా ఎలక్ట్రానిక్ కార్మికుడు. శుక్రవారం రాత్రి సైదాబాద్‌లో సదర్ వేడుకలను చూసేందుకు యాక్టివా బైక్‌పై వచ్చాడు. తిరిగి శనివారం తెల్లవారుజామున 3.15 గంటల సమయంలో ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో ఇమ్లీకా జాద్ వద్ద రౌడీషీటర్ సోహైల్‌తో పాటు మరో ఇద్దరు బైక్‌ను అడ్డగించారు. ఇన్‌స్టాగ్రాంలో పోస్టు చేసిన కిషన్ ఓ ఈ స్టోరీపై నిలదీశారు. బలవంతంగా విశాల్‌ను రెయిన్‌బజార్ పీఎస్ సమీపంలో గల్లీలోని మసీదు వద్దకు తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లాక మరో ఇద్దరు యువకులు వీరితో జత కలిశారు. ఐదుగురు కలిసి విచక్షణారహితంగా దాడిచేశారు. రాయితో, కట్టర్‌తో దాడి చేయడంతో తీవ్రగాయాలపాలయ్యాడు.

ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించి, విశాల్ జేబులో నుంచి రూ.2500 దోచుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటనపై బాధితుడు మాదన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కళ్లలో కారం కొట్టి.. చైన్ స్నాచింగ్

హయత్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): కల్లు విక్రయిస్తున్న వ్యక్తితో మాటలు కలిపిన దుండగుడు కళ్లలో కారం కొట్టి చైన్ స్నాచింగ్ చేసిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కోహెడ ప్రాంతానికి చెందిన తాడిచెట్టు భిక్షపతి(74) అంబర్‌పేట నుంచి కోహెడ వెళ్లే దారిలో కల్లు విక్రయిస్తున్నాడు. ఎప్పటిలాగే శనివారం కూడా కల్లు తెచ్చి రోడ్డుపక్కన విక్రయిస్తున్నాడు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో బైకుపై గుర్తుతెలియని వ్యక్తి భిక్షపతి వద్దకు వచ్చాడు.

కల్లు రేటు ఎంత అని మాటలు కలిపాడు. ఎవరూ లేని సమయంలో అదునుచూసి భిక్షపతి కళ్లలో కారం చల్లి మెడలో ఉన్న ఒకటిన్నర తులం బంగారు గొలుసు తెంపుకొని పారిపోయాడు. కాసేపటికి కోలుకున్న భిక్షపతి హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

రైలునుంచి జారిపడి వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): రైలు నుంచి జారిపడిన ఓ వ్యక్తి మరణించిన ఘటన బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ నారాయణ కేతావత్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని 35 ఏళ్ల వ్యక్తి రైలు పట్టాల పక్కన చనిపోయి ఉన్నాడని సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలను పరిష్కరించేందుకు కృషి

● కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 17వ డివిజన్ కౌశల్య కాలనీలో ఎస్ఎన్‌డీపీ నాలా కోసం ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు స్పెషల్ నిధుల కింద మంజూరైన రూ. 40 లక్షలతో నూతన పనులకు కొలన్ హన్మంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, 17వ డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, సత్యనారాయణ, అంజిబాబు, వేణుగోపాల్‌రెడ్డి, గంగమోహన్‌రావు పాల్గొన్నారు.


కౌశల్య కాలనీ వాసులతో కొలన్ హన్మంత్‌రెడ్డి

కులగణన, కుటుంబ సర్వేపై కాంగ్రెస్ నాయకుల సమావేశం

దుండిగల్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటి కులగణన, కుటుంబ సర్వే సన్నాహక సమావేశాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లిలోని కేవీఆర్ గార్డెన్‌లో మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ శాసన మండలి చీఫ్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జడ్పీటీసీ చైర్‌పర్సన్, మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, కూన శ్రీశైలంగౌడ్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వేలో ప్రతీ ఒక్కరూ భాగ స్వాములై కులగణన చేసే అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, నాయకులు జగ్గయ్యయాదవ్, పరమేశ్వర్‌రెడ్డి, బండి రమేష్, వెన్నెల, కేఎం ప్రతాప్, నర్సారెడ్డి భూపతిరెడ్డి,జోత్స్న శివారెడ్డి, భవాని, మహిళలు,మైనార్టీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

కులగణన, సమగ్ర సర్వేకు సర్వం సిద్ధం

సర్కిళ్ల వారీగా ఇది లెక్క

	కుత్బుల్లాపూర్	గాజులరామారం
బస్తీలు/ కాలనీలు	114	108
కుటుంబాలు	1,10,000	1,05,000
సర్వే చేయనున్న సిబ్బంది	766	825

● 56 ప్రశ్నలతో కూడిన బుక్‌లెట్
● 1591 మంది ఎన్యూమరేటర్లతో ఇంటింటి సర్వే

కుత్బుల్లాపూర్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కులగణన, సమగ్ర సర్వేకు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో సర్వం సిద్ధమైంది. పదిరోజులుగా సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహిస్తూ, సర్వేలో చేపట్టాల్సిన అంశాలపై నిపుణులతో అధికారులు సమగ్రమైన శిక్షణ ఇప్పిస్తున్నారు. ఈ నెల 6 నుంచి చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో 766 మంది ఎన్యూమరేటర్లు పాల్గొననున్నారు. జీహెచ్ఎంసీ, ఆశావర్కర్‌లు, ఐసీడీఎస్, గ్రూపు సభ్యులు, ఎంటమాలజీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులను సర్వేకి ఎంపిక చేశారు. 114 బస్తీల్లో ఈ సర్వేను చేపట్టనున్నారు. 1,10,000 కుటుంబాలను కలిసి కుటుంబ విషయాలను సేకరిస్తారు. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ పర్యవేక్షణ చేస్తారు. అదేవిధంగా నోడల్ అధికారి వీరు చేస్తున్న సర్వేను పరిశీలించనున్నారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో ఇళ్ల జాబితా తయారు చేస్తారు. తర్వాత ప్రతిగడపకు వెళ్లి స్టిక్కరు అంటించి వివరాలను సేకరిస్తారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. 56 ప్రశ్నలతో కూడిన బుక్‌లెట్‌ను ఎన్యూమరేటర్లకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో 108 కాలనీలలో సర్వే నిర్వహించడానికి 825 మంది ఎన్యూమరేటర్లు సిద్ధమవుతున్నారు. 6వ తేదీ ఉదయం నుంచి ప్రతి డివిజన్‌లోని ఇంటింటికి తిరిగి సర్వేచేపడతారు. ఎన్యూమరేటర్లు స్టిక్కరు వేయడం మర్చిపోతే చెత్త సేకరించే కార్మికుల ద్వారా ఎక్కడ స్టిక్కరు వేయలేదో గుర్తించి సర్వే సమగ్రంగా జరిగేలా చర్యలు తీసుకోవడానికి ప్రణాళికను సిద్ధం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం అందించిన సర్వే మెటీరియల్‌ను ఎన్యూమరేటర్లకు అందిస్తున్నారు. ఏదిఏమైనా ఈ నెల 6 నుంచి జంట సర్కిళ్ల పరిధిలో 1591మంది ఎన్యూమరేటర్లతో కులగణన సర్వే జాతర ప్రారంభం కానుంది.


శిక్షణలో పాల్గొన్న స్వయంఉపాధి గ్రూపు సభ్యులు

పారదర్శకంగా సర్వే



కులగణన సర్వేకు కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని రంగారెడ్డినగర్, సుభాష్‌నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్ పరిధిలో సర్వే నిర్వహించడానికి 766 మంది ఎన్యూమరేటర్లు సిద్ధంగా ఉన్నారు. ఈ సర్వే అధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా సాగుతుంది. ప్రజలు ఎన్యూమరేటర్లకు తమ కుటుంబ విషయాలను నిర్భయంగా తెలియజేయవచ్చు.

- వడ్డేపల్లి నర్సింహ్మ, డిప్యూటీ కమిషనర్ కుత్బుల్లాపూర్

నిర్భయంగా వివరాలు చెప్పొచ్చు



గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్ల పరిధిలో ఇంటింటికి సమగ్ర సర్వే కోసం 825మంది ఎన్యూమరేటర్లను సిద్ధం చేశాం. దాదాపు నెల రోజుల పాటు సాగే ఈ సర్వే అధికారుల పర్యవేక్షణలో జరుగుతుంది. ప్రజలు నిర్భయంగా వివరాలు తెలియజేయవచ్చు.

- మల్లారెడ్డి, ఉప కమిషనర్ గాజులరామారం

పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషిచేస్తా


ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి

● సొంటిరెడ్డి పున్నారెడ్డి

గాజులరామారం, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మానవ శరీర అవయవాల్లో కళ్లు ప్రధానమైనవని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని చిత్తారమ్మదేవి నగర్‌లో ఎస్పీఆర్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్లో బస్తీ వాసులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. సుమారు 250 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, వారికి మందులు, కళ్లద్దాలను అందజేశా రు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ బస్తీల్లో ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దశల వారీగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, మెరుగైన వైద్యాన్ని అందిస్తామన్నారు.

సత్కారం

తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి సభ్యులుగా నియమితులైన జనసేన నాయకులు బొంగునూరి మహేందర్ రెడ్డిని కొంపల్లి బీజేపీ నాయకులు ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివాజీరాజు, సరితారావు, సతీష్‌సాగర్, మధు, ప్రకాష్ రావు, అశోక్, గోపాల్‌రెడ్డి, మహిళా నాయకురాళ్లు సూర్యకళ, దుర్గ, మాధురి పాల్గొన్నారు.

- దుండిగల్ (ఆంధ్రజ్యోతి)



సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలి:కూన

షాపూర్‌నగర్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీవిద్య అనే మహిళ అనారోగ్యంతో శస్త్ర చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రిలో చేరడంతో, ఆమె భర్త శ్రీశైలంగౌడ్‌ను సంప్రదించి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించేందుకు సహాయం చేయాలని కోరారు. తక్షణమే శ్రీశైలంగౌడ్ స్పందించి, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి, ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా ముఖ్య మంత్రి సహాయ నిధిని, రూ.1 లక్ష ఎల్‌ఓసీని మంజూరి చేయించి ఎల్‌ఓసీ పత్రాలను శనివారం సచివాలయ ఆవరణలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌చార్జిలు వజ్రేష్‌యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

నకిలీ పత్రాలతో ప్రభుత్వ భూమి విక్రయం

● డిప్యూటీ తహసీల్దార్ నంటూ ప్రచారం ● నిందితుడిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబర్ 2 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ తహసీల్దార్‌నని చెప్పుకుంటూ ప్రభుత్వ భూమికి నకిలీ పట్టాలు, పహాణీలు తయారు చేసి విక్రయించిన నిందితుడిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు అరెస్ట్ చేశారు. జీడిమెట్ల సూరారాం కాలనీలోని శ్రీనిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతీ పీఠంలో పూజారిగా పనిచేస్తున్న ఎన్‌వీవీ సుబ్రమణ్యం శివ్వంపేట మండలంలో ఆలయం నిర్మించేందుకు తగిన స్థలం కోసం అన్వేషిస్తున్నాడు. సుబ్రమణ్యం 2018లో శివంపేట తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లినప్పుడు శివంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఉద్దండపురం నర్సింములు పరిచయమయ్యాడు. తాను తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగినిని, తర్వాత తనకు డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి వచ్చిందని చెప్పాడు. మండలం పరిసరాల్లో ఆలయ నిర్మాణానికి తగిన స్థలాన్ని చూపుతానని నమ్మించాడు. పథకంలో భాగంగా శివంపేట పరిసరాల్లోని ప్రభుత్వ భూమికి సంబంధించి అతడి పేరున నకిలీ పహాణీలు, దస్తావేజులు రూపొందించాడు. ఈ పత్రాలను చూపుతూ ఈ భూమి ఆలయ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని చెప్పాడు. అతడి మాటలు నమ్మిన సుబ్రమణ్యం భూమిని చూసి, సంతృప్తి చెందాడు. భూమి కొనుగోలులో భాగంగా రూ. నర్సింములుకు 1.20 కోట్లు చెల్లించాడు. తర్వాత అది ప్రభుత్వ భూమి అని తెలిసి మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు నర్సింములును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అంతేకాకుండా నిందితుడు నర్సింములు ఇదే తరహాలో ప్రభుత్వ భూమికి నకిలీ పత్రాలు తయారుచేసి ఆలేటి కుమార్ అనే వ్యక్తి నుంచి రూ. 50 లక్షలు వసూలు చేశాడని దర్యాప్తులో తేలిందని సైబరాబాద్ ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ తెలిపారు. భూములు కొనుగోలు చేసేవారు సంబంధిత అధికారులతో పత్రాలు తనిఖీ చేయకుండా కొనుగోలు చేయవద్దని ఈ సందర్భంగా డీసీపీ సూచించారు.

కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీవల్లి


శ్రీవల్లిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

దుండిగల్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): దుండిగల్ జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న శ్రీవల్లి కీసర సెరినిటీ మోడల్ స్కూల్లో జరిగిన రంగారెడ్డి జిల్లా కబడ్డీ టోర్నమెంట్, సెలక్షన్‌లో జిల్లా టోర్నమెంట్‌కు శ్రీవల్లి సెలెక్ట్ అయ్యింది. ఈ టోర్నమెంట్ ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా, అద్దాకుల మండలలో జరగనున్నది. ఈ సందర్భంగా దుండిగల్ జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ అయిన రాధిక, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీవల్లిని అభినందించారు.

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

హైదరాబాద్ సిటీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు మెట్రో, రంగారెడ్డి, మేడ్చల్ జోన్ల పరిధిలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఖైరతాబాద్, కూకట్‌పల్లిలోని మెట్రో, రంగారెడ్డి సీఈ కార్యాలయాలతో పాటు డివిజన్ కార్యాలయాల్లో వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఉన్న వినియోదారుల సమస్యల పరిష్కారానికి ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కేపీహెచ్‌బీ సబ్‌స్టేషన్ ఆవరణలోని విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చని మెట్రో, రంగారెడ్డి జోన్ల సీఈలు చక్రపాణి, పాండ్యనాయక్, హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ ఎస్ఈ వెంకన్న తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జీడిమెట్ల, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): శుక్రవారం అర్ధరాత్రి జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని విమానపురి కాలనీలో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 10మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి 71,770 రూపాయాలను స్వాధీనం చేసుకున్నారు. కాలనీకి చెందిన ముక్కవల్లి గణపతి ఇంటిలో పేకాట ఆడుతున్న గాదె నాగరాజు (39), పి.గౌరినాయుడు(31), కనుమల గౌరీశంకర్(35), బి.కోటేశ్వరరావు(30), కె.రామన్న (35), కె.రమణ(30), బి.దుర్గారావు(30), ఎల్. సూరిబాబు(40), ఎం.గణపతిరావు(40), ఎస్. శ్రీనివాస్(37)లను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.

విద్యార్థులను ప్రోత్సహించడమే సంస్థ ధ్యేయం

● కె.రమాదేవి

నిజాంపేట్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఇన్నోవేటర్ ప్రోగామ్ శనివారం ప్రగతినగర్‌లో ఎలీఫ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏబీసీ ఎలీఫ్ వే హబ్ సంస్థల అధ్యక్షులు, ముఖ్య కార్యనిర్వాహకాధికారి కె.రమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత మూడు నెలలుగా భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అటల్ ఇన్నోవేషన్, మిషన్, నీతి ఆయోబ్ చేపట్టి, జరుగుతున్న కార్యక్రమం. దీనిలో 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు వారి వినూత్న ఆవిష్కరణలపై ఆలోచనలు, వాటి ని మెరుగు పరిచే దిశగా అవగాహన కల్పించడం. దీని కోసం తెలంగాణ నుంచి ఆరు పాఠశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సృజనాత్మకతకు మా నిపుణుల ద్వారా శిక్షణ ఇప్పించి, వినూత్న ఆవిష్కరణలకు చేయూతనిస్తున్నామన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఆర్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనమైన సృజనాత్మక శక్తిని వెలికి తీసుకు వచ్చి, వారిని గొప్ప ఆవిష్కర్తలుగా రూపొందించడంలో ఏబీసీ, ఎలీఫ్, వే హబ్ చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. సాంకేతిక, వ్యాపార మేధాసంపత్తి గల నిపుణుల మార్గదర్శకత్వంలో విద్యార్థులను ప్రోత్స హించడం ఎలీఫ్ ధ్యేయమని, సంస్థల చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ జహరుల్లా అన్నారు. కార్యక్రమంలో 20 మంది విద్యార్థులు, ఇతర రంగాల నుంచి నిపుణులు, అంకుర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎలీఫ్‌లో విద్యార్థుల ఇన్నోవేటర్ ప్రోగ్రామ్

కార్తీకమాసం సందర్భంగా కీసరగుట్టకు ప్రత్యేక బస్సులు

జీడిమెట్ల, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా గండిమైసమ్మ నుంచి కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయానికి ప్రతి ఆది, సోమవారాల్లో ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నామని జీడిమెట్ల డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఉదయం 6.30, 7.30 గంటలకు గండిమైసమ్మ నుంచి బయలుదేరి, తిరిగి అదేరోజు సాయంత్రం కీసరగుట్ట నుంచి 5గంటలకు, 6గంటలకు గండిమైసమ్మ వరకు నడుస్తాయని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9959226150, 7382822588 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

సమస్యల సుడిగుండంలో సర్కారు బడులు


గాజులరామారం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల

గాజులరామారం, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): సర్కారు బడుల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించి, భవిష్యత్తులో వారిని ఉన్నత స్థానాలకు చేర్చేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు పాఠశాలలపై అవగాహన కల్పిస్తూ, కృషి చేస్తున్నా, వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో నాయకులు, అధికారులు విఫలమవుతున్నారు. గాజులరామారం డివిజన్, గాజులరామారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో సమస్యల మధ్య విద్యార్థులు చదువును వెళ్లదీస్తున్నారు. ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు మొత్తం విద్యార్థుల సంఖ్య 153, కాగా అందులో తెలుగు మీడియంలో 78 మంది, ఇంగ్లీష్ మీడియంలో 77 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలోని నాలుగు గదుల్లో ఉపాధ్యాయులు చదువు చెబుతున్నారు. వాటిలో రెండు గదులే ఉపయోగకరంగా ఉన్నాయి.

మరో రెండు గదుల్లో గోడలు పగిలిపోయి, బండలు ఊడిపోయి ఉండగా, వాటిలో ఎలుకలు సావాసం చేస్తున్నాయి. ఆ గదుల్లోనే ఉపాధ్యాయులు విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం బియ్యం బస్తాలను భద్రపరుస్తున్నారు. గతంలో శిథిలావస్థకు చేరిన రెండు గదులను అధికారులు కూల్చివేశారు. కానీ వాటి నిర్మాణంలో జాప్యం జరుగుతుంది.


ఒకే గదిలో ఆఫీస్ రూమ్, విద్యార్థులు

మన ఊరు-మన బడి కింద ఎంపికైన పాఠశాల

గత ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం గ్రామంలో ఉన్న ఈ పాఠశాల మన ఊరు- మన బడి క్రింద ఎంపికైంది. నూతన భవనం నిర్మాణానికి రూ.10 లక్షలు కూడా మంజూరయ్యాయి. కానీ ఒక్క అధికారి కూడా ఈ పాఠశాలను పట్టించుకోవడంలేదు. మంజూరైన నిధుల్లో పాఠశాల విద్యుత్ కోసం కొంతమేర ఖర్చు చేశారు.గతంలో ఉపాధ్యాయులు పాఠశాల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దృష్టికి తెచ్చి, వినతి పత్రం కూడా సమర్పించారు. అయినా ఎలాంటి పనులు ముందుకు కదలలేదు.

టాయిలెట్స్ కొరత

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నా, కాలకృత్యాలు తీర్చుకునేందుకు టాయిలెట్స్ కూడా సరిగా లేకపోవడంతో ఉన్నవాటితోనే విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు.

బండల కింద ఎలుకలు

ఒక గదిలో ఎలుకలు బండలు కింద ఆవాసాలు ఏర్పాటు చేసుకొని, బండల కింద మట్టిని తవ్వేస్తున్నాయి. విద్యార్థులు ఎలుకల మధ్యలోనే చదువును సాగిస్తున్నారు. పాఠశాలలో సౌకర్యాలను కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.


స్లాబ్ కింద పగిలిపోయిన గోడ


ఎలుకలు తవ్విన మట్టి మధ్య వేసిన మధ్యాహ్నం భోజన బియ్యం బస్తాలు

ఉన్న భవనాన్ని కూల్చారు నూతన భవనం ఎప్పుడు?

శిథిలావస్థకు చేరిన రెండు గదులను అధికారులు కూల్చి వేశారు. కానీ నూతన భవన నిర్మాణం చేపట్టడం ఎప్పుడని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కార్పొరేట్ స్కూల్లో లక్షల ఫీజులు కట్టలేక ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపిస్తే, సరైన సదుపాయాలు లేవని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి, ఈ పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని గాజుల రామారం గ్రామవాసులు కోరుతున్నారు.

ఉన్న గది సరిపోవడంలేదు



ఒకే గదిలో రెండు తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులకు అయోమయంగా ఉంది. స్థలం సరిపోవక పోవడంతో ఇరుకుగా కూర్చొని పాఠాలు వింటున్నారు.

- విశ్వనాథ్ (5వ తరగతి విద్యార్థి)

వర్షం వస్తే గదిలో నీరే



వర్షం వచ్చిందంటే స్లాబ్ నుంచి వర్షపు నీరు కురుస్తుంది. ఈ నీరు రెండు, మూడు రోజుల వరకు గదిలోనే నిలువ ఉంటుంది.

- దినేష్ (5వ తరగతి విద్యార్థి)

ప్రభుత్వ పాఠశాలకు స్థలం కేటాయించాలి

నిజాంపేట్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): బౌరంపేట ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని బౌరంపేట వాసులు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, నీటి సౌకర్యానికి బోర్‌ను వేయించాలని ఈటల రాజేందర్‌కి వివరించారు. అలాగే బౌరంపేటలో గల ప్రభుత్వ భూమి సర్వే నంబరు 5లో ఎకరం స్థలం కేటాయించాలని, సుమారు 9 వందల మంది చదువుతున్న ఈ పాఠశాలలో విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కీసరి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, సీతారామ్‌రెడ్డి, రాజరెడ్డి,నాయకులు పాల్గొన్నారు.


ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బౌరంపేట వాసులు

కార్మిక సంఘం నూతన అధ్యక్షుడిగా నాగరాజు

జీడిమెట్ల, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): చింతల్ ప్రవీణ్‌గ్యాస్ ఏజెన్సీ కార్మిక సంఘం నూతన అధ్యక్షునిగా చింతల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్మికులు నాగరాజును ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐదోసారి ఎన్నుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్మికుల ఆశలను వమ్ముచేయకుండా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడతానన్నారు. వినియోగదారులకు నమ్మకంతో గ్యాస్ సరఫరా చేసి, యాజమాన్యానికి కూడా మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్, గోపాల్‌రావు, కమిటీ సభ్యులు జీఎస్.మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, రమేష్, రాము, కొండల్, రవి, రాజు, బుచ్చిరెడ్డి, గిరినాయుడు పాల్గొన్నారు.


నాగరాజును సత్కరిస్తున్న కార్మికులు